Regd. No H. 18

విడి ప్రతి 0–30 పై.

శుక్రవారం 3-7-70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

నెల్లూరు శ్రీ లీలామహల్లో
4-7-70 శనివారంనుండి
Walt Disney
Lt. Robin Crusoe
U. S. N.
రాబిన్ క్రూసో సాహసములు
కన్నుల పండుగ దృశ్యములతో
కూడిన కలర్ చిత్రము

# కార్పొరేషన్ ఎన్నికల వాయిదా రాజకీయాలు

హైదరాబాదు నగరపాలక సంఘానికి క్రితం ఆగస్టులోనే ఎన్నికలు జరగవలసింది. కాని అనాటి ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా పాలకసంఘం కాలపరిమితిని మరో సంవత్సరానికి ప్రభుత్వం పెంచింది. ఈ కాల పరిమితి కూడా దాటిపోతున్నది. కాని ఎన్నికలు జరిపించేబదులు, ఎన్నికలను మరో రెండుసంవత్సరాలదాక వాయిదా వేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ప్రస్తుత సంఘం కాలపరిమితి జూలై 31 తో సమాప్తమైపోతుంది కనుక, ఎన్నికైన సంఘం, మేయరు వగైరా వుండరు.

## మా హైదరాబాదు విలేఖరి

ప్రభుత్వం ఒకంతా కమీషనరునే ప్రత్యేకాధికారిగా నియమించి నగర పరిపాలన కొనసాగిస్తుంది.

ఇంతకుముందే ప్రభుత్వం, స్థానిక పరిపాలన శాఖా డైరెక్టరు లోకనాథం చేత కార్పొరేషన్ వ్యవహారాలగూర్చి దర్యాప్తు చేయించారు. ఈయన సమర్పించిన నివేదికాధారంగా ఎన్నికలను వాయిదావేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ నివేదికలో ఈయన ఎన్నో అక్రమాలను చట్టవిరుద్ధ చర్యలను పేర్కొన్నారు. ఈ ఆరోపణలు క్రితం ఒకటిరెండు సంవత్సరాలకే సంబంధించినవి కావు. 1964-65 నాటివి కూడా వున్నాయి. ప్రస్తుతం మేయరు లక్ష్మీనారాయణ మినహా పూర్వపు మేయర్లందరూ, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారికి కావలసినవారే. ఆయనే ఎంపికచేసి, మేయరుగా కాంగ్రెస్‌పార్టీ నాయకులుగా ఎన్నిక కావడానికి కారణభూతులయారు. ఐనా ప్రభుత్వం, హైదరాబాదునగరవాసులపై అవ్యాజమైన ప్రేమ కలిగి, కేవలం వారి శ్రేయస్సు, ఆరోగ్యంకొరకై, నగరపాలకసంఘ వ్యవస్థను సరిదిద్దేందుకై, ఎన్నికలను రెండు సంవత్సరాలవరకు వాయిదావేసింది.

ఇందులో రాజకీయం లేకపోలేదు. రాజకీయ కారణాలవల్లనే అలాచేయడం జరిగిందని ఘంటాపథంగా చెప్పవచ్చు. అసలు ప్రైవేటు సంభాషణల్లో ఈ విషయాన్ని ప్రభుత్వ వర్గం వారుకూడా అంగీకరిస్తారు. రాజకీయ కారణాలపై అదివరకు ఎన్నిసార్లు మ్యునిసిపాలిటీలను ప్రభుత్వం రద్దు చేయలేదుగనుక! ఈ గౌరవం బహుశా విజయవాడ మ్యునిసిపాలిటీకి దక్కినన్నిసార్లు మరో స్థానికసంస్థకు దక్కివుండదు.

ప్రస్తుతం హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషను చట్టాన్ని పూర్వం హైదరాబాదు రాజ్యంలో చేశారు. ప్రజా పరిపాలన వీర్పడి అప్పటికి స్వల్పకాలమే జరిగింది గనుక, అనాటి అధికారంలోనున్న వారిలో ఆదర్శవాదం ఇంకా నశించలేదు కనుక, అనాటి చట్టంలో ఎన్నికైన కార్పొరేషన్ను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఇవ్వలేదు. కావలసివుంటే ఒక ఏడాదిపాటు ఎన్నికను వాయిదా వేయవచ్చును కాని సంఘాన్నే రద్దుచేయడానికి వీల్లేదు. బ్రిటిష్ హయాంనాటి ఈ అధికారం, మన ప్రస్తుత

—కొరవ 7 వ పేజీలో

శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్
అమర్‌నాథ్‌తోసహా సంపూర్ణ ఉత్తరదేశయాత్ర 65 రోజులు
23-7-70 తేది నెల్లూరునుండి టూరిస్టు
క్యారేజీలు బయలుదేరును.
ఈయాత్రలో శ్రీ రామానంద యోగాశ్రమ సంస్థాపకులు
శ్రీ శ్రీ శ్రీ యోగిమాతాజీ శిష్యులు
శ్రీ శ్రీ శ్రీ అభేదానందస్వాములవారు
పాల్గొంటారు.
పూర్తి వివరములకు:-
శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్,
7/21, గోపురంవీధి,
రంగనాయకులపేట - నెల్లూరు-1
ఫోన్ నెం: 922.

# ఓటు ఎవరికి? ఎందుకు?

## సేవారంగాన్ని విస్తృతం చేసుకోదలచిన జనార్ధనరెడ్డికి చేయూత నివ్వడం ధర్మం!

వి. ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి, ఎం. ఎస్‌సి. ఈ విధంగా వ్రాస్తున్నారు—

సాధారణంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలు- అందునా పట్టభద్రుల నియోజక వర్గంనుంచి- చప్పగా, నిస్సారంగా వుంటాయి. కాని ఈసారి రాయలసీమ తూర్పు పట్టభద్రుల నియోజకవర్గంనుంచి ఎన్నిక మాత్రం రసవంతంగావుంది. ఎన్నికలో నిలబడ్డ అభ్యర్థులందరూ సుప్రసిద్ధులు గావడం, అందరూ సామ్యులు, విద్యావంతుల అభిమానానికి పాత్రులు గావడంమూలాన ఎన్నిక చాల ఆసక్తిజనకంగా వుండబోతుంది. అభ్యర్థులందరూ సమాన అర్హతలు గలవారైనప్పుడే ఓటర్ల బాధ్యత ఎక్కువౌతుంది. యోగ్యుడేగాక ప్రయోజకుడైన అభ్యర్థిని నిర్ణయించి, అట్టి అభ్యర్థి విజయానికి అన్నివిధాల కృషిచేయవలసిన బాధ్యత వారికుంటుంది. అందుచేత ఈ సారి ఈ ఎన్నికల్లో ఎక్కువమంది ఉత్సాహంతో పాల్గొంటారనేందుకు సందే



శ్రీ జనార్దనరెడ్డి

హంలేదు. ప్రచారంకూడ ముమ్మరంగాను, హుందాగాను జరుగుతూవుంది. సరిగ్గా ఎన్నికల సమయంలో ఒక అభ్యర్థిపై సత్య ప్రపంచాన్ని కలవరపెట్టే విషప్రచారానికి మరొక అభ్యర్థి పాలుపడ్డారనే విషయాన్ని, ఈ పరిణామాన్ని తలచిన్నే అత్యస్తుతికి వేరొక అభ్యర్థి దిగారనే విషయాన్ని విస్మరిద్దాం-

అభ్యర్థుల అర్హతలను సమదృష్టితో పరిశీలించినప్పుడు యోగ్యతలో అందరూ సమానమైనా, ప్రయోజకత్వంలో మాత్రం జనార్దనరెడ్డి ప్రథముడనేది నిర్వివాదం. కొన్ని సంవత్సరాల క్రితం కుగ్రామంగా వున్న నాకాడు నేడు విద్యానగరంగా, సేవాక్షేత్రంగా, సమాజ సేవానక్తులైన వారికి యాత్రాస్థలంగా వికసించి, యావదాంధ్ర దేశంలో ప్రసిద్ధం గావడమే గాకుండ, అఖిలభారతస్థాయిలో పరిచయమైందంటే అది జనార్దనరెడ్డి ప్రతిభకు, దూరదృష్టికి, పరిపాలనా సామర్థ్యానికి, నిర్మాణాత్మక కౌశలానికి, బహిరంగ యోగ్యతాపత్రం. ఇట్టి యువకుడు తన సేవారంగాన్ని విస్తృతం చేసుకోదలచినప్పుడు, చేయూతనివ్వడం, అభివృద్ధి నాశించే విద్యావంతులందరి పవిత్రధర్మం. అందుచేతనే జనార్దనరెడ్డికి విజయాన్ని ఆకాంక్షిస్తాము.

హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల పట్టభద్రులు

# జనార్దనరెడ్డికి జయం చేకూర్చాలి!

## -శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డి విజ్ఞప్తి

హరిజనోద్ధరణకు జీవితాన్ని అంకితంచేసిన ఋషితుల్యుడు శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డిగారు ఈ క్రింది ప్రకటన పంపారు—

"పట్టభద్రుల తరపున ఆంధ్ర శాసన మండలికి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి పోటీచేస్తున్నారు. జనార్దనరెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు; అనేక సంక్షేమ సంస్థలకు అధిపత్యం వహిస్తూ, జయప్రదంగా నిర్వహిస్తున్నవాడు. ప్రజాశ్రేయస్సుకోసం పాటుబడుటకు వారు సర్వసంసిద్ధత కలవారు. కావున అందరు పట్టభద్రులైన ఓటర్లు; ముఖ్యంగా హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులకుచెందిన పట్టభద్రులు తమ ఓట్లను జనార్దనరెడ్డిగారికిచ్చి వారికి ఘనవిజయం చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాను. మీరు జనార్దనరెడ్డిగారికిచ్చే ప్రతి ఓటు తమ సంక్షేమానికిచ్చుకునే ఓటుగా పరిగణించవలసిందిగామనవిచేస్తున్నాను"

శ్రీ ఏనుగు పట్టాభిరామరెడ్డిగారు ఏ ఎన్నికలోనూ విజ్ఞప్తులు చేసినట్లు మాకు

—కొరవ 7 వ పేజీలో


మీ అభిమాన
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము
ట్రంకురోడ్డు (ఫోన్: 990) నెల్లూరు.
మీ అభిరుచులకు, క్రొత్త డిజైన్లకు
ఎల్లప్పుడు ఆహ్వానితులు
నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.
మీ సహృదయ సహకారములతో
అనుమతిపొందిన
—మీ అభిమాన
తాండెపు బ్రదర్సు.



# రాజా ఎరువు వాడిన
## రైతు రాజే ఔతాడు

రాజా అంటే అభివృద్ధి పర్చిన అమ్మోనియం సల్ఫేట్ 20.6% N ఎరువు. భారత దేశపు భూసారము. శీతోష్ణ పరిస్థితులకు అనువుగా తయారు చేసింది.

భూమిలోవున్న నత్రజనిని బహు స్వల్పంగా పోగొట్టుకొని, మొక్కలకు ఆహారాన్ని హెచ్చుగా అందించి బాగా ఎదిగేలా జాగ్రత్తగా తయారు చేసిందే యీ రాజా ఎరువు. రాజా ఎరువును నిల్వ చేసుకొనుట, కలుపు గొనుట చాలా సులభం. రాజా ఎరువు వరి పంటకు పెట్టింది పేరని మా పరిశోధనలు రుజువు పర్చాయి. రాజా ఎరువు వల్ల పల్లపు భూముల్లో, మెట్ట భూముల్లో కూడా సమృద్ధిగా పంటలు పండుతాయి. మీరు రైతుల్లో రాజా అయిపోతారు. రాజా ఎరువుకు నేడే మార్చేయండి.




రాజా ఎరువు ఎక్కడ లభిస్తుందో?

మీకు దగ్గర్లో వున్న హిందూస్థాన్ స్టీల్ ఫెర్టిలైజర్ డీలరు వద్ద లభిస్తుంది

HINDUSTAN STEEL LIMITED

ఇది హిందూస్థాన్ స్టీల్ ఉత్పత్తి.

Ism-HSR-1/70 TEL


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)